

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 107 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: హైదరాబాద్ బుధవారం 27 -11-2024 వెల: 5/రూ -


## జగన్‌కు ఆదానీ ముడుపులు

**సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

**ఢిల్లీ పర్యటనలో బిజీగా డిప్యూటి సిఎం పవన్**

**కేంద్రమంత్రులతో వరుస భేటీలు**

న్యూఢిల్లీ,నవంబర్26: జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని చెప్పారు. ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతర మీడియాతో ఆయన మాట్లాడారు.

2లో





## హైదరాబాద్‌ను ముక్కలు చేసే కుట్ర!

**నగర ఇమేజ్‌ను డ్యామేజ్ చేయడంలో బీజేపీ భాగం ఉంది**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ వర్గం సంతోషంగా లేదు**

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం**

**ఈ నెల 29న 10వేల మందితో తెలంగాణ భవన్‌కు దీక్షా దివస్ భారీ ర్యాలీ**

**ఒక్కో నియోజకవర్గం నుంచి రెండు వేల వరకు శ్రేణులు పాల్గొనేలా ప్లాన్**

2లో



## రాజ్యాంగం పుస్తకాన్ని విద్యార్థులకు అందిస్తాం: లోకేశ్

'గత ఐదేళ్లలో రాజ్యాంగం విలువ తెలుసుకున్న మొదటి వ్యక్తిని నేను. ఈ పుస్తకం పట్టుకొని పాదయాత్ర చేశాను. ఆర్టికల్ 19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ గురించి గళమెత్తా' అని మం త్రి నారా లోకేశ్ అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడా రు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**

**సేకరణ కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలి**

**ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**రైతు పండగను కలెక్టర్లు విజయవంతం చేయాలి**

2లో

హైదరాబాద్: రాష్ట్రంలో ధాన్యం సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లతో పాటు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## ఫడణవీసే కొత్త సీఎం!

**మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ శిందే రాజీనామా**

**ప్రకటనకు మరో 3 రోజులు?**

**సీఎం పదవికి శిందే రాజీనామా**

**ఆపద్ధర్మ సీఎంగా కొనసాగింపు**

న్యూఢిల్లీ, ముంబై, నవంబరు26: మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ శిందే రాజీనామా చేశారు. తన రాజీనామాను గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు సమర్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని శిందేకు గవర్నర్ సూచించారు. మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడణవీసను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసే అవకాశం ఉంది. హెూం మంత్రిత్వ శాఖ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందని తెలిసింది.

2లో





## ప్రజలకు మెరుగైన జీవితం మన బాధ్యత

**ప్రజలకు మెరుగైన జీవితం మన బాధ్యత**

**కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు కలిసి పని చేయాలి**

**పౌరుల క్రియాశీల భాగస్వామ్యంతో రాజ్యాంగ ఆదర్శాలు బలోపేతం**

**రాజ్యాంగ దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**'రాజ్యాంగ అసెంబ్లీ' సంప్రదాయాలను కొనసాగిద్దాం: స్పీకర్ ఓం బిర్లా**

న్యూఢిల్లీ, నవంబరు 26: రాజ్యాంగ స్ఫూర్తితో సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు కలిసి పనిచేయడం కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థల బాధ్యత అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.

## వారు రాజీనామా చేయాలి: షర్మిల సవాల్

విజయవాడ: "భారత రాజ్యంగం మార్చ్" పేరుతో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర చేశారు. విజయవాడ కాంగ్రెస్ కార్యాలయం నుంచి.. ఎంజీరోడ్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. రాజ్యాంగం పుస్తకం చేతపట్టి షర్మిల పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉందంటే మన రాజ్యాంగమే కారణమని తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతుల నుంచి ధాన్యం సేకరణ సజావుగా సాగేలా పర్యవేక్షించేందుకు జిల్లాల వారీగా నియమితులైన ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం..మంగళవారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ కూడా త్వరగా చెల్లించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లను ఉపేక్షించొద్దు అక్రమాలకు పాల్పడే మిల్లర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రవాణా సమస్యలు తలెత్తకుండా తగినన్ని లారీలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. సన్నాలకు బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుండడంపై రైతులు ఆనందంతో ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తోంది. ఆ ధాన్యం విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. 30న మహబూబ్‌నగర్‌లో రైతు పండగను జరుపబోతున్నాం. దీన్ని కలెక్టర్లు విజయవంతం చేయాలి' అని సీఎం కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు.

# జగన్‌కు ఆదానీ ముడుపులు

(మొదటి పేజీ తరువాయి)

'మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదని మీడియా అడుగుతోంది. వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా. హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు. నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. గత ప్రభుత్వంలో బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత లేవు' అని పవన్ విమర్శించారు. అంతకుముందు కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్‌తో పవన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి కొన్ని అంశాలను షెకావత్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక వర్సిటీ వంటి 7 అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. వీటికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలకు సంబంధించిన పలు అంశాల తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్నారు.భేటీ ముగిసిన అనంతరం పవన్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గజేంద్ర సింగ్ అంటే అపారమైన గౌరవం ఉందని, ఆయన జలశక్తి మంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు సహకరించారని అన్నారు. పర్యాటక రంగంలో 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని, ఆంధ్రప్రదేశ్‌కు 975 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, గండికోట ఇండియన్ గ్రాండ్ కేనియన్‌లా అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం పెట్టాలని కోరామని.. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు.. పెండింగ్ ప్రాజెక్టులు.. ఇతర అంశాలపై వారితో చర్చలు జరిపామన్నారు.బుధవారం ఉదయం పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పవన్ కళ్యాణ్ భేటీకానున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ రెండో సారి ఢిల్లీకి వచ్చారు. కొద్ది రోజుల కిందట ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రి అమిత్ షా (ంపతిబి ఃూరజీర)తో సమావేశం అయ్యారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం కోసం ఆయనను అమిత్ షా పిలిచినట్లుగా సమాచారం. ఆ తర్వాత ఇప్పుడు మరోసారి ఢిల్లీకి వచ్చారు.కాగా రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఏపీని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని చెప్పారు. ఏటా పది శాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాల తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై సహచర మంత్రులు, అధికారులతో పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎకో టూరిజానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాం' అన్నారు.

'కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్‌లు ఏర్పాటు చేశారు. అలాంటి థీమ్ పార్క్‌లు మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్స్‌లీహిల్స్‌ల్లో అద్భుతమైన కొండ ప్రాంతాలున్నాయి. సినిమాల ద్వారా పర్యాటక ప్రాంతాలకు సులువుగా ప్రచారం కల్పించవచ్చు.

# ఫడణవీసే కొత్త సీఎం!

రెండున్నరేళ్ల ఫార్ములా ఉండదని, ఐదేళ్లు ఫడణవీస్ సీఎంగా కొనసాగుతారని పార్టీ వర్గాల సమాచారం. ఈ విషయంలో పూర్తి స్థాయి స్పష్టత రానప్పటికీ అధికారిక ప్రకటనకు మరో రెండు, మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫడణవీసను సీఎం చేస్తే ఏక్‌నాథ్ శిందేను డిప్యూటీ సీఎం చేస్తారని ప్రచారంలో ఉంది.దీనికి తోడు కీలకమైన పట్టణాభివృద్ధి శాఖ కూడా ఇస్తారని తెలిసింది. అయితే ఆయన డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించకపోతే కేంద్ర మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. శిందే కేంద్ర మంత్రి పదవికి ఒప్పుకున్నా డిప్యూటీ సీఎం పదవి శివసేనకు ఇస్తామని బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చినట్లు తెలిసింది. శివసేన నుంచి ఉదయ్ సామంత్, శంభురాజే దేశాయ్, దీపక్ కెసార్కర్‌లలో ఒకరిని డిప్యూటీ సీఎంగా ఎంపిక చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. శిందే డిప్యూటీ సీఎం పదవిని లేదా కేంద్ర మంత్రి పదవిని తీసుకోవాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అఠవాలే సలహా ఇచ్చారు. మరోవైపు, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా కొనసాగుతారని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఆర్థిక శాఖ సహా కీలకమైన పది శాఖలు ఎన్సీపీకి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

## రాజ్యాంగం పుస్తకాన్ని విద్యార్థులకు అందిస్తాం: లోకేశ్

'నేను పాదయాత్ర చేసేటప్పుడు నాటి పాలకులు, అధికారులు రాజ్యాంగ నిబంధనలను పాటించలేదు. అప్పటి ప్రతిపక్ష నే త చంద్రబాబునూ ఎన్నో ఇబ్బందులకు గు రి చేశారు. దాని ఫలితమే గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'పిల్లల కోసం భారత రాజ్యాంగం' పేరుతో ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలు, సమరయోధుల చరిత్ర తెలిపే విధంగా పుస్తకాలు రూపొందించి అందించాలని నిర్ణయించాం' అని లోకేశ్ తెలిపారు.

# వారు రాజీనామా చేయాలి: షర్మిల సవాల్

ఇవాళ(మంగళవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ...దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తగా, నేతగా, సీఎంగా ఎదిగారని కొనియాడారు. ఆయన బిడ్డగా తాను ఇలా చెప్పడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఆరోజు రాజ్యాంగం రచించడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఈరోజు రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో కాంగ్రెస్ పాత్ర ఉందని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా.. రాజ్యాంగం రక్షణ కోసం కాంగ్రెస్ పని చేస్తుందని వైఎస్ షర్మిల ఉద్ఘాటించారు. "అధికారంలో లేనప్పుడు కూడా భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ నెత్తిన పెట్టుకుని మోస్తుంది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. ఈ రాజ్యాంగాన్ని రక్షించడానికి రాహుల్ గాంధీ తన ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. భారత రాజ్యాంగం ఇంత గొప్పది అయితే.. అధికారంలో ఉన్న బీజేపీ విలువనివ్వడం లేదు. బీజేపీ వారి సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ప్రజల హక్కులను కాలరాస్తుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా మీడియాతో సహా వారి గొంతు నొక్కేస్తున్నారు.

# హైదరాబాద్‌ను ముక్కలు చేసే కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక ఘట్టం కేసీఆర్ దీక్ష అని, ఈ నెల 29న నగరవ్యాప్తంగా దీక్షా దివస్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో మంగళవారం హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సమావేశం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని నేతలకు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్‌ను మూడు లేదా నాలుగు ముక్కలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే కుట్రలో బీజేపీకి కూడా భాగం ఉందని విమర్శించారు. నిత్యం జనంలో ఉండి ప్రజల కష్టాల్లో తోడు ఉండే వారందరికీ అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ చెప్పారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగా ఈ నెల 29న ఉదయం 9 గంటలకు నిమ్స్ హాస్పిటల్‌లో 2వేల మందికి పండ్ల పంపిణీ, సాయంత్రం నాలుగు గంటలకు బసవ తారకం క్యాన్సర్ దవాఖాన నుంచి తెలంగాణ భవన్‌కు భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ భవన్‌లో జరిగే దీక్షా దివస్‌కు హైదరాబాద్‌లోని వివిధ నియోజకవర్గాల నుంచి 10వేల మంది వరకు హాజరు అవుతారని నేతలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, విప్లవ్, నేతలు ఎంఎన్ శ్రీనివాస రావు, తలసాని సాయి కిరణ్, మన్నె గోవర్ధన్, కిశోర్ గౌడ్, ఆర్వీ మహేందర్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన జీవితం మన బాధ్యత

మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈ మూడు వ్యవస్థలతోపాటు పౌరులందరి క్రియాశీల భాగస్వామ్యంతో రాజ్యాంగ ఆదర్శాలు బలోపేతమవుతాయన్నారు. గత కొన్నేళ్లుగా పార్లమెంటు చేసిన అనేక చట్టాల్లో ప్రజల ఆకాంక్షలు ప్రస్ఫుటమయ్యాయని, సమాజంలోని అన్ని వర్గాలు.. ప్రత్యేకించి బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కూడా అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. పౌరులంతా తమ భావాల్లో రాజ్యాంగ ఆదర్శాలను కలిగి ఉండాలని, ప్రాథమిక విధులను పాటించాలని, 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణం లక్ష్యం దిశగా అంకితభావంతో ముందుకు కదలాలని ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ దేశం కంటే తమ మతవిశ్వాసాలకే రాజకీయ పార్టీలు అధిక ప్రాధాన్యం ఇస్తే మన స్వాతంత్ర్యం రెండోసారి ప్రమాదంలో పడుతుందని అంబేడ్కర్ చెప్పినట్లు గుర్తుచేశారు.



# అభివృద్ధి పనులకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సంగారెడ్డి టౌన్ ,నవంబర్26 (డైలీ రిపోర్ట్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు హాజరుకావాలని కోరుతూ మంత్రులు దామోదర రాజరసింహ, (సీతక్క) అనసూయ ల లెటర్ పాడ్ ను పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఎం జి ఎన్ఆర్ ఇజిఎస్, సి ఆర్ ఆర్ కింద 2750 కోట్ల నిధులతో బడ్జెట్ అంచనాలు తయారు చేసినట్లు అధికారులు చెప్పారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు , అంగన్వాడి భవనాల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. మార్చి 2025 నాటికీ పనులు పూర్తి అవుతాయాని తెలిపారు. కార్యక్రమంలో పి ర్ ఈ ఈ జగదీశ్వర్ మెదక్, దీపక్ కుమార్ డి ఈ (పి ఆర్ ) సంగారెడ్డి, అరవింద్ ఏ ఈ స్పెషల్ సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కసాల బుచ్చిరెడ్డి, ఏ ఈ కొండాపూర్, శ్రీనాథ్ రెడ్డి, ఏ ఈ ఈ కంది, అఫ్రోజ్ ఏ ఈ ఈ సంగారెడ్డి తదుతరులు పాల్గొన్నారు.

## మాధారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న : కాట శ్రీనివాస్ గౌడ్







జిన్నారం మండలం మాదారం గ్రామంలోని కోలన్ అనంతరెడ్డి గార్డెన్స్ లో కోలన్ చంద్రపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నరు .

జిన్నారం/గుమ్మడిదల నవంబర్ 26,(డైలీ రిపోర్ట్)

## నీలం మధు ముదిరాజ్ ను ఆహ్వానించిన ఉట్ల గ్రామ నాయకులు

**జిన్నారం,నవంబర్26(డైలీ రిపోర్ట్):** 28 గురువారం నాడు 12 గంటలకు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘ భవనం ప్రారంభోత్సవం కార్తీక మాస వనభోజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ గారిని ఉట్ల మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్ ఉట్ల బోగురు సత్యనారాయణ పూజారి బిక్షపతి పూజారి శ్రీనివాస్ బుషు బిక్షపతి చిరుమని మల్లేష్ నీరుని ప్రశాంత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను

# వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ

వ్యవసాయ, రైతు, కార్మిక సంఘాలు




**వికారాబాద్ డైలీ రిపోర్ట్:** రైతు వ్యతిరేక మూడునల్ల చట్టాలు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో ఆందోలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు భూమోల్ల కృష్ణయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి వై గీత, ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్,సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి పీర్ మహమ్మద్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు మంగమ్మ లు మాట్లాడుతూ. సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కె ఎం), కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు వ్యవసాయ, రైతు, కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దేశంలోని వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుటకై రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చాడని, ఈ చట్టాలను రద్దు చేసేవరకు దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. కొంతమంది పెట్టుబడిదారుల కోసం యావద్దేశ సంపదనంతా దార దత్తం చేస్తూ పేదల యొక్క జీవన ప్రమాణాలను దెబ్బతీస్తూ హక్కుల పైన ఆంక్షలు విధిస్తూ కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని కుదేలు చేసేటటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన రైతుల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంటామని రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ నిరస న కార్యక్రమంలో వ్యవసాయ రైతు కార్మిక సంఘాల నాయకులు వెంకటయ్య, మల్లేష్, శ్రీకాంత్, రాములు, సుదర్శన్, సురేష్, అనంతయ్య, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ లింగ మహారాజ్ ఆశీర్వాదం

**సంగారెడ్డి: నవంబర్ 26, ( డైలీ రిపోర్ట్ ):** సంగారెడ్డి జిల్లా అల్లీపూర్ గ్రామంలో మంగలి సంగమేష్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశానికి గుల్బర్గా జిల్లా కమలాపూర్ మాణిక్యేశ్వర ఆశ్రమం నుండి శ్రీ దత్ దిగంబర శరన్ శంకర్ మహారాజ్ మంగలి సంగమేష్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సమాజంలో అందరం నీతి నిజాయితీతో మెలగాలని ఐకమత్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు, కుటుంబ సభ్యులు మంగలి సంగమేష్, దత్తు, రాజు, కిష్టమ్మ లకు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేశారు.

## తప్పిపోయిన చిన్నారిని పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పిన టీడీపీ నేత బోధనబోయిన అరుణ్ యాదవ్

**గిద్దలూరు,డైలీ రిపోర్ట్ నవంబర్ 26:** పై ఫోటోలోని చిన్నారి తప్పిపోయి గిద్దలూరు పట్టణం లోని మార్కెట్ వద్ద ఉండి ఏడుస్తూ న్న 3 సంవత్సరల పిల్లోన్ని అది గమనించిన గిద్దలూర్ మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. సోషల్ మీడియా ల లో చూసి ఈ చిన్నారి తల్లిదండ్రులు ,బంధువులు పోలీస్ స్టేషన్ వెల్లి కి చిన్నారిని తీసుకొని సీఐ ,కి గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగాభారత రాజ్యాంగ దినోత్సవం

### ఈర్ల రాజ ముదిరాజ్ అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు



**అమీన్ పూర్ ,నవంబర్ 26 (డైలీ రిపోర్ట్):** అమీన్పూర్ మండలం పటేల్ గూడా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఈర్ల రాజు ముదిరాజ్ పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కంజర్ల విష్ణు, జయ బాలరాజ్, జయ నందు, కంజర్ల రాములు, జయ శ్రీనివాస్,తన్నీరు శ్రీకాంత్,తదితరులు పాల్గొని భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది..

## ఓటర్ లిస్ట్ జాబితా పై సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ వెంకయ్య గౌడ్

**శంకర్పల్లి నవంబర్ 26:(డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో పొలిటికల్ పార్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టు జాబితాలో మార్పుల చేర్పుల విషయంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ ఈనెల 30వ తేదీన ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, బిజెపి తరపున బండమీది వెంకటయ్య, కాంగ్రెస్ తరపున పొడవు శ్రీనివాస్, సిపిఎం తరపున మల్లేష్, సిపిఐ తరపున చంద్రయ్య పాల్గొన్నారు.





## బీఎస్పీ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**సిద్దిపేట అర్బన్ 26, మంగళవారం:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృతత్వం ప్రామాణికంగా తీసుకుని భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఎంతో కష్టపడి శ్రమించి లిఖితపూర్వకంగా రాజ్యాంగాన్ని రచించాడు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అభివర్ణించారు. 395 ఆర్టికల్స్ , 8 షెడ్యూలు, 22 భాగాలుగా తయారైన రాజ్యాంగాన్ని నవంబర్ 26న ఆమోదించారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పంగబాబు, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, పట్టణ అధ్యక్షులు గోపాల ప్రసాద్ మరియు స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా,అవగాహన సదస్సు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి




**సంగారెడ్డి బ్యూరో నవంబర్ 26:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను గుణంగా , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవానీ చంద్ర సూచనలతో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి శ్రీ.బి.రమేష్ సంగారెడ్డి పట్టణం నందు గల తెలంగాణ గిరిజన న్యాయ కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ దినొస్తవం సందర్బంగా జడ్జి గారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం, 26 నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు, దీనిని జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ఈ ప్రత్యేక రోజు 1949లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించడాన్ని సూచిస్తుంది, ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. 1949లో రాజ్యాంగాన్ని ఆమోదించిన విషయాన్ని గుర్తుచేసుకోవడానికి నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు. ఇది దేశానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించిన నాయకుల కృషి మరియు దార్శనికతను గౌరవిస్తుంది.భారత రాజ్యాంగ దినోత్సవం ,మన దేశానికి మార్గనిర్దేశం చేసే ప్రాథమిక సూత్రాలను గౌరవిస్తుంది. పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని నిర్ధారించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ఇది మనకు గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, దేశవ్యాప్తంగా ప్రజలు రాజ్యాంగ ప్రవేశికను చదవడం ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జరుపుకుంటారు. పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ సంస్థలు రాజ్యాంగం మరియు దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి. భారతదేశంలో రాజ్యాంగం అత్యున్నతమైన చట్టం. అన్ని ఇతర చట్టాలు దాని సూత్రాలను అనుసరించాలి.ఇది ఏర్పాటు చేయబడిన నియమాలు మరియు మార్గదర్శకాల సమితి ప్రకారం ప్రభుత్వం నడుస్తుందని నిర్ధారిస్తుంది.ప్రాథమిక హక్కులను రక్షిస్తుంది.రాజ్యాంగం పౌరులందరికీ సమానత్వం మరియు జీవించే హక్కు వంటి ప్రాథమిక హక్కులను హామీ ఇస్తుంది.ఈ దినోత్సవం లో జడ్జి శ్రీ బి.రమేష్ ,కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ.నిరీక్షణ రావు , లెక్చరర్లు మరియు విద్యార్థులు, చీఫ్ డిఫెన్స్ లీగల్ కౌన్సెల్ శ్రీ.దేవదాస్ పాల్గొన్నారు.



# అందరూ రాజ్యాంగ గూటి కిందకే!



భారత రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమూహారం కాదు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు మూల స్తంభాలుగా- అన్ని విధాలా ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయం. 75సంవత్సరాలుగా సామాజిక, ఆర్థిక, లింగ భేదాలకు అతీతంగా- దేశ ప్రజల జీవితాల్నీ ప్రభావితం చేస్తూనే ఉంది. పేద, ధనిక అని తేడా లేకుండా ఓటు హక్కు, భావప్రకటన స్వేచ్ఛ, ఇష్టం వచ్చిన ధర్మాన్ని పాటిస్తున్నారన్నా అని రాజ్యాంగ చలవే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం- రాజ్యాంగం ద్వారా సంక్రమించినవే. సమాజంలోని ప్రతివ్యక్తి - నిరక్షరాస్యుడు, విద్యాధికుడు, కూటికి లేని నిరుపేద, ధనవంతులు కానీ ప్రతి ఒక్కరు రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగిస్తున్నవారే.

**భారత రాజ్యాంగం పాలకులకు అధికారాలు ఇవ్వడమే కాకుండా...**

**దానికి జవాబుదారీ తన్నాన్నీ జతచేసింది**

**అంటరానితనంపై అంకుశం**

**సోషల్ ఇంజినీరింగ్ స్వేచ్ఛకు అండగాభావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అందరికీ ఓటు**

అడ్వకేట్ - సౌజన్య (సంగారెడ్డి జిల్లా) తో స్పెషల్ ఇంటర్వ్యూ....




THE CONSTITUTION OF INDIA

Preamble. WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens:

JUSTICE, social, economic and political;

LIBERTY of thought, expression, belief, faith and worship;

EQUALITY of status and of opportunity;

and to promote among them all

FRATERNITY assuring the dignity of the individual and the unity of the Nation;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు తమవి నాగరిక దేశాలని తమకు తామే కితాబులిచ్చుకున్నాయి. కానీ వివక్షల్లేకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించలేదు. అందుకున్న భిన్నంగా భారత రాజ్యాంగం మాత్రం స్వాతంత్ర్యం పొందిన వెంటనే కులం, మతం, లింగభేదం- చదువు, ధనిక, పేద ఇలాంటి వివక్ష లేకుండా వయోజనులందరికీ సార్వజనీన ఓటు హక్కు అందించిందన్నారు.

**సంగారెడ్డి బ్యూరో నవంబర్ 26:(డైలీ రిపోర్ట్):** భారత రాజ్యాంగం పాలకులకు అధికారాలు ఇవ్వడమే కాకుండా, దానికి జవాబుదారీ తన్నాన్నీ జతచేసింది. ప్రజల గురించి అధికారిక నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాలు, అధికారులు, పాలకులు- ప్రజాభిప్రాయానికి, ప్రజా ప్రయోజనానికి అనుగుణంగా నడుచుకోవాలని నిర్దేశిస్తోంది

- ప్రజలకు సేవలందించడానికి శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల్ని నెలకొల్పింది భారత రాజ్యాంగం. ఆ 3 వ్యవస్థలనూ పరస్పర సమన్వయంతో పనిచేసే ఏర్పాటు చేసింది. అంతేకాకుండా ప్రతి వ్యవస్థకూ హద్దుల్ని నిర్ణయించింది. శాసన నిర్మాణ వ్యవస్థ ప్రజల కోసం చట్టాలు చేస్తే- వాటిని కార్యనిర్వాహక వ్యవస్థ అమలు చేస్తుంది. ఇక ఈ చట్టాల అమలును న్యాయ వ్యవస్థ సమీక్షిస్తుంది. అయితే ఒక వ్యవస్థ పనిలో మరొక వ్యవస్థ తలదూర్చకుండా నిబంధనలు ఉన్నాయి.
- భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులందరూ స్వాతంత్ర్య సమరయోధులే. వారు ఏ హక్కుల కోసం అయితే బ్రిటిష్ పాలకులతో పోరాటం చేశారో- ఆ హక్కుల్ని రాజ్యాంగంలో భారత పౌరులందరికీ అందజేశారు. రాజ్యాంగ నిర్మాతలు సూత్రీకరించిన ప్రాథమిక హక్కులు- తరతరాల భారత పౌరులకు అందించిన గొప్ప వరం అనే చెప్పాలి. 'ససవే మానుసే పజా మమ'(నా రాజ్యంలోని మనుషులందరూ నా బిడ్డలు) అంటూ వివక్షతా రాహిత్యం అశోక చక్రవర్తి తన శిలాశాసనాల్లో పేర్కొన్నారు. అది 12వ అధికరణం నుంచి 35వ అధికరణం వరకూ విస్తరించి ఉన్న ప్రాథమిక హక్కుల్లో తొణికిసలాడుతుంది. ప్రాథమిక హక్కులు మన రాజ్యాంగానికి పునాది. ఇందులో 32వ అధికరణం ఎంతో ప్రధానమైంది. అది లేకపోతే రాజ్యాంగానికి విలువే లేదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ ఆర్టికల్ భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిది అని ఆయన అన్నారు.
- అద్భుత చరిత్ర ఉందని చెప్పుకొనే భారతావనిని వెంటాడిన అవలక్షణం అంటరానితనం! దీనిపై అంకుశమెత్తింది మన రాజ్యాంగం. 23వ అధికరణం అంటరానితనాన్ని నిషేధించింది.
- కేవలం అంటరానితనాన్ని నిషేధించం మాత్రమే కాకుండా- రిజర్వేషన్ల రూపంలో సరికొత్త సమాజిక ఇంజినీరింగ్‌కు మన రాజ్యాంగం అవకాశం కల్పించింది. తరతరాల వెలివేతను అనుభవించిన బలహీన వర్గాల 0వారికి రిజర్వేషన్ల రూపంలో అండగా నిలిచింది.
- భారత పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల్లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రధానమైనది. ఈ హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. సమాజంలో స్వేచ్ఛా సమానత్వాలు పరిఢవిల్లడానికి అనివార్యమైనది ఈ అధికరణ. వ్యక్తులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి, తమ భావాలను సాటి మనుషులతో పంచుకోడానికి, విజ్ఞానం పొందడానికి, పంచడానికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ చాలా ముఖ్యమైనది. అయితే ఈ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ- సమాజ భద్రత, జాతీయ భద్రత, నైతికత అనే హద్దులకు లోబడి ఉంటుంది. ఈ మేరకు రాజ్యాంగం సూచించింది. ఈ హక్కును అనుభవించాలంటే కొన్ని బాధ్యతలూ నిర్వర్తించక తప్పదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావించేవారు.



## శంకర్పల్లి లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు: మాజీ ఎంపిటిసి బిసోల్ల అశోక్ కుమార్



**శంకర్పల్లి నవంబర్ 26:(డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి మున్సిపల్ కేంద్రంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించబడిన మన రాజ్యాంగం నవంబర్ 26 1946న ఆమోదించబడింది. అంబేద్కర్ గారిని స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి నంబర్ 26:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ సభ్యులు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత డా. రోజా భారతి మాట్లాడుతూ 2025 జనవరిలో విడుదల కాబోతున్న సినిమా పోస్టర్ ను ఆలయ ఆవరణలో శివుని ఆశీస్సులతో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. చిత్ర యూనిట్ ను ఆలయ కమిటీ శేష వస్త్రాలతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, లీలావతి, గోపాల్, ప్రమోద్ ఉన్నారు.

## శంకర్‌పల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**శంకర్ పల్లి నవంబర్ 26:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సామాజిక సమరసత సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దామోదర్ రెడ్డి, రామ్మోహన్, నర్సింలు, సురేష్, శ్రీపాల్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, అరవింద్, సంగమేశ్, శిరీష పాల్గొన్నారు.

## రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, నవంబర్26 ( డైలీ రిపోర్ట్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి స్వీకరించిన ధాన్యమును ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వెలగనూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలను వెంటనే ట్యాబ్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం రైతుల తో మాట్లాడారు. రవి సీజన్లో జొన్న పంట సాగుకు ఇదంతా ప్రాజెక్టు నీరు గ్రామానికి దగ్గరగా ఉన్నప్పటికీ సాగు తాగునీటికి ఉపయోగంలో లేదని కలెక్టర్ కు రైతులు వివరించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వెలుగనూరు గ్రామపంచాయతీ లో మల్టీ పర్పస్ వర్కర్లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, విండో చైర్మన్ నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఎస్సీల భూములు తీసుకోవడమేనా

## కొంత మంది వ్యక్తులు ఎస్సీల భూములు బలవంతంగా లాక్కోవడం ఏంటి ...సిపిఎం నాయకులు





**సంగారెడ్డి మున్సిపాలిటీ,నవంబర్ 26 (డైలీ రిపోర్ట్) :** సంగారెడ్డి మండల్ పసల్వాది గ్రామపంచాయతీ పరిధిలో అనేక సంవత్సరాల నుండి ఎస్సీలు భూమిని సాగు చేసుకున్న సారవంతమైన ఎస్సీల భూములు బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వం గుంజుకోవడమేంటని కొంతమంది నాయకులు ఎస్సీల నుండి అక్రమంగా కొనుగోలు చేసిన భూములు తిరిగి వాళ్ళకు అప్పజెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి, సాయిలు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫసల్వాది గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఇంటింటికి తిరిగి విరివిగా విరాళాలు సేకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి, సాయిలు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మండల పరిధిలో ఫసల్వాది గ్రామపంచాయతీ గల దాదాపు 1950 నుండి ఇక్కడ ఎస్సీలు సారవంతమైన భూములు సాగు చేసుకుంటున్నారు. సర్వే నెంబరు 559 గల 48 ఎకరాలు ఎస్సీలు ఒక వంద కుటుంబాలు ఇక్కడ సాగు చేసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వము ఎస్సీల భూములు తీసుకోవడం ఏంటని అన్నారు. అభివృద్ధి అంటే ఎస్సీల భూములు తీసుకోవడమే నా, ఈ భూమి మీదనే జీవనోపాధి సాగిస్తున్న ఎస్సీల భూములు తీసుకోవద్దని ఆయన అన్నారు ఈ భూముల జోలికి వస్తే ప్రభుత్వం పతనం తప్పదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీల భూములు భూముల జోలికి రావద్దని అన్నారు. మేము అధికారం కోస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఎస్సీల భూములు గుంజుకోవడం లేవని అన్నారు వెంటనే స్పందించి ఎస్సీల భూములు వెంటనే వారికి తిరిగి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం,యాదగిరి మాట్లాడుతూ సర్వేనెంబర్ 543 గల ఎస్సీల భూములు కొంతమంది నాయకులు అక్రమంగా ఎస్సీలను బెదిరించి 50 ఎకరాల భూమిని కొనుగోలు చేశారని అన్నారు వారికి నష్టపరిహారము ఇవ్వకుండా తూతూ మంత్రంగా నష్టపరిహారం ఇవ్వడం లేదని అన్నారు గ్రామంలో కొంతమంది నాయకులు ప్రజలను బెదిరించి బలవంత భూములు తీసుకోవడం ఏంటని అన్నారు ఈ సర్వే నెంబర్ లో భూములు తీసుకున్న వ్యక్తి పైన చర్య తీసుకొని ఎస్సీలకు వెంటనే ఆ భూములను తిరిగి ఇవ్వాలని ఆయన అన్నారు లేకపోతే ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు రజిత రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707